క్లుప్తంగా

వృద్ధులకు దుప్పట్లు, బియ్యం అందజేత


దుప్పట్లు అందజేస్తున్న నర్సింహారెడ్డి

మునగాల: మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ శివారులోని ఇందిర అనాథాశ్రమంలోని 22మంది వృద్ధులకు ఆదివారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కొప్పుల నరసింహారెడ్డి తన భార్య కొప్పుల లక్ష్మమ్మ జ్ఞాపకార్థం దుప్పట్లు, 25కెజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దాతృత్వ స్వభావం కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయలు ఓరుగంటి రవి, నల్లపాటి శ్రీనివాస్, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

నేరేడుచర్ల : భారత క్రికెటర్ విరాట్ కోహ్లీ పుట్టిన రోజు వేడుకలను ఆదివారం విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేరేడుచర్లలోని సహృద ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బోగోజు రవి, ఇంతియాజ్, షాహిద్, సన్నీ, సాయి, నాని, యశ్వంత్, సతీష్, మల్లికార్జున్, మధు, హర్ష తదితరులున్నారు.

మంచి ఆహారమే పరమ ఔషధం


సెమినార్‌లో మాట్లాడుతున్న వనం ప్రసాద్

కోదాడఅర్బన్ : మంచి ఆహారమే పరమ ఔషధం అని ప్రకృతి వనం ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విజయీభవ, స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆహారం, ఆరోగ్యం అంశంపై ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యం బాగుండాలంటే ఆహార అలవాట్లపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సమావేశంలో కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు ఈ నెల 4న సూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్స్‌పాల్ సీహెచ్.ధనవిజయలక్ష్మి ఆదివారం తెలిపారు. ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సును పెంపొందించడం అనే అంశంలో గురుకుల పాఠశాల జూనియర్ సైంటిస్టులు సమర్పించిన నివేదిక, అలాగే డయాబెటిక్ 4 న్యూట్రిషన్ ఫుడ్ అనే అంశంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన జి.శ్రీలక్ష్మి, నమిత, జి.నిత్యలను ప్రిన్స్‌పాల్ ధనవిజయలక్ష్మి అభినందించారు.

ఆర్థికసాయం అందజేత

నడిగూడెం : మండల కేంద్రానికి చెందిన చిలుకూరు శ్రీనివాసచారి (45) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుటుంబానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోళ్ల నర్సిరెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గుండు శ్రీనివాస్, నాయకులు గుండు శ్రీను, పూరి సుదీర్, గడ్డం మల్లేష్, ఎలుగూరి నాగరాజు, పల్లపు శ్రీను, గుండు లింగరాజు పాల్గొన్నారు.

వీల్ చైర్ పంపిణీ

హుజూర్‌నగర్ : పక్షవాతంతో బాధపడుతూ మంచానికే పరిమితమైన హుజూర్‌నగర్‌కు చెందిన గుంజ ఏడుకొండలుకు పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు ఆకుల రాము, పట్టణ కమిటీ సభ్యుల ఆర్థిక సహకారంతో ఆదివారం వీల్‌చైర్ అందజేశారు.

వృద్ధుడికి గాయాలు

మోతె : తాటిచెట్టు పైనుంచి పడి ఓ వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మోతె మండల పరిధిలోని రాఘవాపురంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన బత్తిని కృష్ణయ్య(60) ఆదివారం ఉదయం స్థానికంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా మోకు జారడంతో కిందపడి పోయాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కృష్ణయ్యను స్థానికులు గమనించి సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు.

బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గిరిజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన గిరిజన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల ఆత్మీయ సమ్మేళనంలో వారు పాల్గొని మాట్లాడారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అని బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో దాదాపు 4 వేల తండాలను, నియోజకవర్గంలో 49 గూడెలను, తండాలను నూతన గ్రామపంచాయతీలుగా చేసినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన తెలంగాణను లౌకిక రాష్ట్రంగా నిలుపుతున్నామని తెలిపారు. అనంతరం వారిని గజమాలతో సత్కరించారు. అడ్వకేట్ నగేష్ రాథోడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి బాణోతు రమణ నాయక్, నాయకులు గట్టు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ పార్వతి కొండా నాయక్, జెడ్పీటీసీ జగన్ నాయక్, బాణోతు వెంకటేశ్వర్లు, గుగులోతు మోహన్ రావు, కష్ణ నాయక్, బాణోతు బాబు, నవీన్ నాయక్, బక్షు నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే సైదిరెడ్డి చిత్రంలో గట్టు శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి అండగా ఉంటాం

బీఆర్‌ఎస్‌లో చేరిన నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటామని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మేళ్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, హుజూర్‌నగర్ మండలాల్లోని వివిధ పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, గట్టు శ్రీకాంత్‌రెడ్డి ఇంటి వద్ద బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎంపీ, ఎమ్మెల్యేలు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పట్టణంలోని పద్మశాలి భవన్‌లో కార్మిక సంఘ నాయకులు పచ్చిపాల ఉపేందర్ ఆధ్వర్యంలో వివిధ కార్మిక సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బాణోతు రమణ నాయక్, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, వేముల శేఖర్‌రెడ్డి, వీరనాగిరెడ్డి పాల్గొన్నారు.

దేవ్లాతండాలో ఎమ్మెల్యే ప్రచారం

పాలకవీడు: తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని బీఆర్‌ఎస్ అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి మండలంలోని దేవ్లాతండాలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కిష్టిపాటి అంజిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, దొండపాటి అప్పిరెడ్డి, తాటికొండ వెంకట్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలి

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కుక్కడపు మహేష్ అధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువజన కాంగ్రెస్ శ్రేణులు గ్రామ గ్రామానికి వెళ్లి కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అనంతరం యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శిగా యరగాని నర్సింహారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుల నరేందర్, బూరుగడ్డ గ్రామ అధ్యక్షుడిగా బత్తిని వీర బాబుగౌడ్, ఉపాధ్యక్షులుగా గంధము గురువయ్య, యరగాని సతీష్‌లకు ఎంపీ ఉత్తమ్ నియామక పత్రాలు అందజేశారు, సమావేశంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, పీసీసీ సభ్యులు ఈడ్పుగంటి సుబ్బారావు, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్, యరగాని భిక్షం, నాగయ్య పాల్గొన్నారు.


నియామక పత్రాలు అందజేస్తున్న ఎంపీ ఉత్తమ్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది

మేళ్లచెరువు : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని నల్లగొండ ఎంపీ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన బూతు స్థాయి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వందల ఏండ్లు ఉండాల్సిన కాళేశ్వరం,మేడిగడ్డ ప్రాజెక్టులు నాసిరకంగా చేసిన పనులకు కూలిపోతున్నాయన్నారు. కార్యక్రమంలో కొట్టె సైదేశ్వరరావు,గోవిందరెడ్డిఅప్పిరెడ్డి,రామచంద్రయ్య,యరగాని నాగన్న గౌడ్,శ్రీనివాసరెడ్డి,కృష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అభ్యర్థి ప్రచారం

నేరేడుచర్ల : రానున్న ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో బీఎస్పీని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ అభ్యర్థి రాపోలు నవీన్‌కుమార్ కోరారు. ఆదివారం నేరేడుచర్ల మండలంలోని జానలదిన్న గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు నర్సింహారావు, నాగార్జున, వెంకటేశ్వర్లు, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వాలి

- బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి: కోదాడ నియోజకవర్గ అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వాలని బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కోరారు. ఆదివారం మండల పరిధిలోని కొత్తగూడెం, గోండ్రియాల, లకారం, కిష్టాపురం, మొగలైకోట, శాంతినగర్ గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తున్న తనకు ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మేనిఫెస్టోలోని హామీలనుబీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.


అనంతగిరి : గోండ్రియాలలో మాట్లాడుతున్న బొల్లం మల్లయ్య యాదవ్

బీఆర్‌ఎస్‌కు మద్దతు

కోదాడఅర్బన్ : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు మున్నూరు కాపు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు ఇంట్లో సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ మున్నూరు కాపు సంఘం ఎన్నికల సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. సమ్మేళనంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాలేటి రామారావు, చందు నాగేశ్వరరావు, ఉపేందర్, కల్లూరి పద్మజ, చంద్రమౌళి, తుపాకుల భాస్కర్, సైదయ్య పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ మద్దతు మల్లయ్యకే..

కోదాడలో బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యకు తమ మద్దతు ఇస్తున్నట్లు కోదాడ నియోజకవర్గ ప్రైవేట్ విద్యుత్ వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. ఆదివారం తమ సంఘం కార్యాలయంలో జరిగిన సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, వర్కర్స్ పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి

కోదాడరూరల్ : గిరిజనుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ కోదాడ అభ్యర్థి ఎస్.పద్మావతి అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని బాలాజీనగర్ 7, 8వవార్డుల్లో ప్రచారం నిర్వహించి 7వ వార్డు కౌన్సిలర్ కైలాస్వామినాయక్‌ను పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. సంతు సేవాలాల్ భవన నిర్మాణానికి తనవంతుగా సహకారం అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా లంబాడ సాంప్రదాయ వేషధారణతో నృత్యాలు చేశారు. అంతకుముందు బాలాజీనగర్‌లో ఆమెకు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో సైదానాయక్, నాయకులు సీహెచ్.లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, వంటిపులి వెంకటేష్, శంకర్‌నాయక్, వాల్యానాయక్, భిక్షం, రాజునాయక్, రవి ఉన్నారు.

దర్జీల సంక్షేమానికి కృషిచేస్తా

దర్జీల అభివద్ధి, సంక్షేమానికి తనవంతుగా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్.పద్మావతిరెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని రాంరెడ్డిపాలెం రోడ్డులో లేడీస్ టైలర్స్‌తో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మంగా, పగడాల రామచంద్రారెడ్డి ఉన్నారు.


కోదాడలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పద్మావతి

కాంగ్రెస్ పార్టీలో చేరిక

కోదాడ పెరిక సంఘం మహిళా అధ్యక్షురాలు గుండు అనురాధ మాజీ ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్.పద్మావతిరెడ్డి సమక్షంలో ఆదివారం ఆ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, గుండు మధు, లక్ష్మీనారాయణరెడ్డి, మహబూబ్‌జానీ, ఎర్నేని బాబు, సాయమ్మ, రేవతి ఉన్నారు.

అభివృద్ధికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ

అనంతగిరి: అభివృద్ధి, సంక్షేమాలకు మారుపేరుగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేస్తుందని ఆ పార్టీ కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఖానాపురంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్, కాశయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు జొన్నలగడ్డ కృష్ణలతో పాటు మరో వంద కుటుంబా వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ముస్కు శ్రీనివాస రెడ్డి, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ కోణతం ఉమా, జొన్నలగడ్డ కోటేశ్వరరావు, బాణోతు బాబునాయక్, గుర్రం వెంకటరెడ్డి, గాదె రామారావు, డేగ కొండయ్య పాల్గొన్నారు.


అనంతగిరి: ఖానాపురంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతి

మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత మోదీదే

- హుజూర్‌నగర్ బీజేపీ అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి

హుజూర్‌నగర్ : దేశంలో మహిళలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీకే దక్కుతుందని హుజూర్‌నగర్ బీజేపీ అభ్యర్థిని చల్లా శ్రీలతారెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన పట్టణ, మండల శక్తి కేంద్రాల ఇంచార్జి, బూతు అధ్యక్షుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ముస్లిం మహిళలకు కూడా ప్రధాని ప్రభుత్వంలో పెద్దపీట వేశారని తెలిపారు. బీజేపీ మతతత్వ పార్టీ కాదని, అన్ని వర్గాల శ్రేయస్సును కోరుకునే లౌకిక పార్టీ అని ఆమె తెలిపారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు కల్పించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి గడపకు చేరవేయాలని, దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జి, కర్ణాటక ఎమ్మెల్సీ రవికుమార్, ప్రభారి ఈవి రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, నాయకులు సురేష్, అంబాల నరేష్ గౌడ్, ఇంటి రవి, కోటిరెడ్డి, గుండెబోయిన వీరబాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న చల్లా శ్రీలతారెడ్డి

బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌లో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్ బాషా, మన్సూర్‌అలీ, నాయకులు రమేష్‌బాబు, సుందరయ్య, సోమిరెడ్డి, సైదిరెడ్డి, రాము, ఆదిరెడ్డి, నారాయణ, తదితరులున్నారు.

తమ్మరలో బీఆర్‌ఎస్ నాయకుల ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోదాడరూరల్ : పట్టణ పరిధిలోని తమ్మరబండ పాలెం బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో షేక్.సైదాబీ, కృష్ణయ్య, శ్రీధర్ , నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కోదాడలో పద్మావతిని గెలిపించాలి

మునగాల: కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీనుంచి బరిలో ఉన్న మాజీ ఎమ్మెల్యే ఎస్.పద్మావతిరెడ్డి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు విలాసకవి రమేష్‌రాజు కోరారు. ఆదివారం మండలంలోని ఆకుపాములలో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఆయన ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జిల్లా వెంకటేశ్వర్లు, నాయకులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, వీరేందర్ గౌడ్, వీరయ్య, విశ్వనాథం, సోషల్ మీడియా ఆర్గనైజర్ జిల్లేపల్లి గోపి, రాములు, దావీద్, అర్జున్, శ్రీకాంత్, శ్రీను, మధు, రమేష్, వెంకన్న, అంజి, వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.


ఆకుపాములలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరిక


పార్టీలో చేరిన వారితో ఎంపీటీసీ తదితరులు

మోతె : మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక ఎంపీటీసీ పగడాల విద్యావతివెంకట్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇండ్ల వెంకటేశ్వర్లు, నాయకులు జిల్లపెల్లి ముత్తయ్య, సురకంటి వెంకటరెడ్డి, ఐతబోయిన జగ్గయ్య, నకిరకంటి మల్లయ్య, అండెం నారాయణ, బొడ్డు శ్రీను, రంగయ్య, జిల్లపల్లి లెనిన్, దోసపాటి నరేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

నడిగూడెం : విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి, కుంభజడ నరేష్‌తో పలువురు ఆదివారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కోదాడ ఎమ్మెల్యేగా బొల్లం మల్లయ్య యాదవ్‌ను గెలిపించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భోనగిరి ఉపేందర్, మాజీ సర్పంచ్ దున్నా సుధాకర్, నాయకులు జలీల్ అహ్మద్, బొల్లం శ్రీను, దాసరి శ్రీను, జలీల్ పాల్గొన్నారు.

బేస్‌బాల్ క్రీడలో రాణించాలి

కోదాడఅర్బన్ : బేస్ బాల్ క్రీడలో రాణించి జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోదాడ ఎంఈవో సలీం షరీఫ్ కోరారు. ఆదివారం కోదాడలోని సీసీరెడ్డి ఉన్నత పాఠశాలలో బేస్‌బాల్ జిల్లా మెన్, ఉమెన్ జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బేస్‌బాల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఉస్మాన్‌లు మాట్లాడుతూ ఎంపికైన జట్లు ఈ నెల 10 నుంచి 12 వరకు నిర్మల్ జిల్లాలో జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీల్లో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిద్దిఖ్, చందా శ్రీనివాసరావు, పిన్ని మధు, జానిమియా, సురేష్, జయంత్, జానకి రాములు, అంకిరెడ్డి, జబ్బార్, వ్యాయామ ఉపాధ్యాయులు కొండలు, చంప్లానాయక్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో వ్యాయామ ఉపాధ్యాయులు

గోపాలకృష్ణారెడ్డికి శ్రద్ధాంజలి

కోదాడరూరల్ : మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇర్ల గోపాలకృష్ణారెడ్డి ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. నివాళులర్పించిన వారిలో నాగిరెడ్డి, నరోత్తమ్మరెడ్డి, ఇర్ల వెంకటనర్సిరెడ్డి, ఓ.శ్రీనివాసరెడ్డి, సిద్ధు, ఎండి.రఫీ, కాలతిరిపి గాంధీ తదితరులు ఉన్నారు.

రజక అభ్యర్థులను గెలిపించాలి

కోదాడఅర్బన్ : అసెంబ్లీ ఎన్నికల్లో రజక కులానికి చెందిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని జాతీయ ధోబీ రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు గోపీ రజక పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడలో బీఎస్పీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిల్లుట్ల శ్రీనివాస్‌కు మద్దతుగా వారు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొమరాజు ఆంజనేయులు, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

విశ్వరూప బహిరంగ సభను జయప్రదం చేయాలి

గరిడేపల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 11న నిర్వహించే మాదిగల విశ్వరూప బహిరంగ సభను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఇంచార్జి తొరిగంటి అంజయ్య కోరారు. ఆదివారం మండల పరిధిలోని సర్వారం గ్రామంలో విశ్వరూప కరపత్రాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధనకు నిర్వహించే మహాసభకు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గకార్యక్రమంలో కొండపల్లి ఆంజనేయులు, బచ్చలకూర ప్రసాద్, మాదాసు గోపి, సుధాకర్, ఒగ్గు ఇస్సాక్ పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నడిగూడెం : హైదరాబాద్‌లో ఈ నెల 11న నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ కోదాడ నియోజకవర్గం ఇన్‌చార్జి వేపూరి రాజు, ఎం ఈఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని రత్నవరంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మొలుగూరి సైదులు, మొలుగూరి నర్సింహారావు, దాట్ల నాగేశ్వరరావు, జొన్నలగడ్డ గోవిందు, బాబు, పరమయ్య, పాల్గొన్నారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ముగిసిన ఆలయ వార్షికోత్సవం

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిర్డీ సాయి బాబా మందిరం 22వ వార్షికోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. పలువురు ప్రముఖులను సన్మానించారు. కార్యక్రమంలో సాయి సేవ సమితి ట్రస్ట్ సభ్యులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, బుస్సా మహేష్, సూర్యప్రకాశరావు, కృష్ణయ్య, శ్రీనివాస్, ఉపేందర్, సత్యనారాయణ, రాము, దయాకర్, ఆలయ పూజారి రాజశేఖర్ శర్మ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి


ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

మునగాల: కోదాడ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌ను రెండో సారి గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకుడు కందిబండ సత్యనారాయణ కోరారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలోని పలు వార్డులలో వారు ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించారు. రాష్ట్రంలో పేద,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసేది ఒక్క కేసీఆర్ మాత్రమేనన్నారు.సీఎం కెసిఆర్ ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రిని చేయడానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కందిబండ సత్యనారాయణ, చింతకాయల ఉపేందర్, బంగారు సత్యం, ఉడుం కృష్ణ, వల్లోజు నరసింహారావు, షేక్ సైదా, రామయ్య, ఎల్.నాగబాబు, నల్లపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా శ్రీలక్ష్మీనర్సింహుడి నిత్య కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకల్యాణాన్ని అర్చకులు ఆదివారం వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకార్చనలు, నిత్యహోమం, మూలవిరాట్‌మూర్తికి, పంచామృతాభిషేకం, ఎదుర్కోళ్ల మహోత్సవం చేపట్టారు. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లను నూతన పట్టువస్త్రాలంకరణలో కల్యాణతంతు ప్రారంభించారు. ముందుగా విష్వక్సేనునిపూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాశన, మదుపర్కపూజ, మాంగల్యధారణ, తలంబ్రాలతో కల్యాణం నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్, అర్చకులు, శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఫణిభూషణ మంగాచార్యులు, ఆంజనేయాచార్యులు, వంశీ, అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కులను కాపాడాలి


సంతకాలు సేకరిస్తున్న నాయకులు

నేరేడుచర్ల : దళితుల హక్కుల కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధనుంజయనాయుడు కోరారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగాల పరిరక్షణకు వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్‌ల ఆధ్వర్యంలో ఆదివారం సంతకాల సేకరణ చేపట్టారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు నగేష్, మర్రి నాగేశ్వర్‌రావు, వెంకటయ్య, అనంత్ ప్రకాశ్, సత్యం, లక్ష్మి, శ్రీను, తిరుపతయ్య, కృష్ణ, సైదులు, అంజయ్య తదితరులున్నారు.